www.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక


మంగళవారం

26 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 1 సంపుటి : 5 పేజీలు : 8 వెల : రూ. 5/-

## భారత భద్రతా నిబంధనలతోనే స్టార్‌లింక్ సేవలకు గ్రీన్‌సిగ్నల్!

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ సంస్థకు స్థానికంగా శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు భారత్ అనుమతించింది. అయితే భారతీయ వినియోగదారుల డేటాను విదేశాలకు రూటింగ్ చేయడం, కాపీ చేయడం, డీక్రిప్ట్ చేయడం వంటివి నిషేధమని కేంద్రం స్పష్టం చేసింది. యూజర్ ట్రాఫిక్ ఎక్కడా విదేశీ సర్వర్‌లకు మిర్రర్ అవకుండా ఉండేందుకు దేశంలోనే ఎర్త్ స్టేషన్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని షరతులు విధించింది.




## పీఎం మోదీ డిగ్రీ వివరాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు

- ఢిల్లీ హైకోర్టు
- ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్హతలపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతోంది.
- అయితే ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది ఢిల్లీ యూనివర్సిటీ.
- మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించేందుకు యూనివర్సిటీ సిద్ధంగా ఉన్నా, అవి అపరిచితులతో పంచుకోవడం గోప్యత ఉల్లంఘన అవుతుందని ఢిల్లీ యూనివర్శిటీ తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

# దేశానికి అతిపెద్ద సంపద యువతే

- ఉస్మానియా తెలంగాణ పునర్మిణానికి సిద్ధంగా ఉండాలి
- వర్శిటీలో కలియతిరిగిన రేవంత్
- అవసరమైతే 1000 కోట్లు ఇస్తాం
- ఉస్మానియా వర్సిటీని ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తా
- యువ నాయకత్వం దేశానికి అవసరం
- విద్యార్థులకు నేను ఇచ్చేది నాణ్యమైన విద్య మాత్రమే
- తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం
- నేను సీఎం అయ్యాక సామాజిక బాధ్యతగా వర్సిటీలకు వీసీలను నియమించాను.
- "పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారే




హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధిపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రూ.1000 కోట్లు కావాలన్నా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఓయూను స్థాయిని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల స్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖ కోసం ఏడాదికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. నేటి ఉదయం ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో కొత్తగా నిర్మించిన దుందుభి, బీమా హాస్టల్ భవనాలను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడే డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదు. ఈ యూనివర్సిటీ తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఇంజనీర్స్ కమిటీని ఏర్పాటు చేసి - మిగతా3లో



## మరి మీ ఎంపీలు కూడా ఓట్ చోరీతోనే గెలిచారా?

- మహేష్ కుమార్ ఓట్ చోరీ అంటున్నారు కదా
- ఇది ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ
- ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది

నిజామాబాద్

తెలంగాణలో సైతం ఓట్ చోరీ జరిగిందంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. మహేష్ కుమార్ ఓట్ చోరీ అంటున్నారు కదా.. ఇది ఓట్ చోరీ కాదు.. రాహుల్ గాంధీ బ్రెయిన్ చోరీ అంటూ మండిపడ్డారు. ఏ ఓటర్ లిస్టుతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందో అదే ఓటర్ లిస్ట్‌తోనే బీజేపీ కూడా గెలిచిందన్నారు. ఈరోజు(సోమవారం, ఆగస్టు 25) నిజామాబాద్ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రామ్ చందర్‌రావు.. కాంగ్రెస్‌పై విరుచుకుప డ్డారు. ప్రధానంగా లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందనే - మిగతా3లో

## 'బండి సంజయ్ సహా బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు



- తెలంగాణలో బండి సంజయ్ సహా, బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు
- ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు
- మాకు తెలంగాణ బీజేపీ ఎంపీల గెలుపుపై అనుమానాలున్నాయి
- ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాస్తాం
- మా నిజామాబాద్ జిల్లాలోనూ దొంగ ఓట్లున్నాయి

కరీంనగర్

తెలంగాణలో బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారని సంచలన ఆరోపణలు చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. రాష్ట్రంలో బీజేపీ ఎంపీల గెలుపుపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. అలాగే, బీహార్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది అంటూ జోస్యం చెప్పారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మాట్లాడుతూ.. తెలంగాణలో బండి సంజయ్ సహా, బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారు. ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నారు. మాకు తెలంగాణ బీజేపీ ఎంపీల గెలుపుపై అనుమానాలున్నాయి. ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాస్తాం. మా నిజామాబాద్ జిల్లాలోనూ దొంగ ఓట్లున్నాయి. అది నేను నిరూపిస్తాను. మహారాష్ట్రలో కోటి దొంగ ఓట్లు నమోదు చేశారు. నిజామాబాద్‌లోనూ మహారాష్ట్ర ప్రజలకు ఓట్లు ఉన్నాయి. కరీంనగర్‌లోనూ ఓ డబల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. ఓట్లు చోరీ చేసే అవసరం కేవలం బీజేపీకే ఉంది. బీహార్ ఎన్నికల్లోనూ అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రజల్ని చైతన్యపర్చేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు.

## ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే

- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు అమిత్ షా కౌంటర్
- వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే
- నైతికత గురించి నాకు చెప్పొద్దు..
- "విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు.
- ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు






## 3,4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు

- కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ST సంస్కరణలపై చర్చ
- మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ ఊా నిర్మాణంపై కూడా

## దేశమంతా యూరియా కొరత

- తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మంత్రి బహిరంగ లేఖ
- యూరియా కొరత అంశంపై లేఖ రాసిన మంత్రి
- యూరియా కొరతకు రెండు కారణాలు ఉన్నాయన్న మంత్రి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరియా అంశంపై రైతులకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోనే కాదని దేశమంతటా యూరియా కొరత ఉందని తెలిపారు. తెలంగాణలో యూరియా కొరత పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన బహిరంగ లేఖ రాశారు. యూరియా కొరతకు ముఖ్యంగా రెండు కారణాలు ఉన్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఎర్ర సముద్రంలో నౌకాయానం నిలిచిపోవడంతో యూరియా సమయానికి అందడం లేదని తెలిపారు. రెండవది, దేశీయంగా యూరియా ఉత్పత్తి డిమాండుకు తగిన స్థాయిలో లేదని వెల్లడించారు.





## ఇవేం దిక్కుమాలిన జోకులు

- బహిరంగ క్షమాపణలు చెప్పండి!
- సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని
- వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశం
- కమెడియన్లకు సుప్రీం కోర్టు ఆదేశం

# ఏఐటీయుసి లో చేరిన సింగరేణి ఏరియా హాస్పిటల్ సిబ్బంది.

- కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.
- ఏరియా హాస్పిటల్ లో ఉన్న సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి కృషి చేస్తామని గుర్తింపు సంఘం ఏఐటీయుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జరిగిన చేరికల కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి హాస్పిటల్ లలో పని చేస్తున్న కార్మికులు, పారా మెడికల్ సిబ్బంది కి పదన్నోతులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. దీని పై గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజమాన్యం తో ఇటీవల జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో హాస్పిటల్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. సింగరేణి హాస్పిటల్ లో పని చేస్తున్న వివిధ వృత్తుల్లో పని చేస్తున్న సిబ్బంది ఐక్యంగా ఉంటే ఏ సమస్య ఐన పరిష్కారం లో ఏఐటియుసి ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు. అదే విధంగా ఏఐటియుసి లో చేరిన మెడికల్ సిబ్బంది సీనియర్ స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి, శ్రీ కాంత్, గోపి క్రిష్ణ, రమేశ్, శశికాంత్, కిరణ్, సరిత, స్వరూప రాణి లకు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఏరియా హాస్పిటల్ ఏఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు దాసరి అనిల్, భాస్కర్, సత్యనారాయణ , విద్యాసాగర్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, ఉప్పులేటి తిరుపతి, ఏ.వి.ఎస్. ప్రకాశ్, కే.జగదీశ్, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

- గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్, గోదావరిఖని టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి, నిపుణులతో పనులు చేయించండి. మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు, ప్రజలకు అసౌకర్యం కలిగంచద్దు డీజే లకు అస్సలు అనుమతి లేదు రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు. మైకులు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలి మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి. భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి. గణేష్ మండపాల వద్ద ఇతర మతాలను, వ్యక్తులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పాటలు ప్లే చేయడం చేయకూడదు గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదు. గణపతి మండపాలు ఏర్పాటు చేసే దగ్గర కచ్చితంగా రెండు డ్రమ్ములలో వాడరు ఒక ఐదు బస్తాలలో ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఏర్పాటు చేయాలి అనుకోని అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగపడతాయి. రాత్రి పడుకునేటప్పుడు ఖచ్చితంగా మండపలను కర్టెన్స్ తో, కానీ ఏదైనా రేకులు, ఇతర వస్తువులు అడ్డుపెట్టాలి. లోపలికి జంతువులు గాని లేదా ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా, దేవుని వద్ద దీపాలు ఉంటాయి కనుక గాలి కి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక భద్రత దృష్ట్యా క్లోజ్ చేసుకోవాలి. వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి, ట్రాఫిక్కు ఆటంకం కలిగించరాదు.

మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలి.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం



**సామాన్యుడి అస్త్రం న్యూస్ కరీంనగర్ :** ఈరోజు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న జనహిత పాదయాత్ర లో భాగంగా ఎల్ కే గార్డెన్స్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ పి సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి , పలు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సభలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జనహిత పాదయాత్ర ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకున్న మహోన్నతమైన నిర్ణయం అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త భుజం మీద భుజం వేసుకుని కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ అని, జనహిత పాదయాత్ర ప్రతి ఇంటికీ కాంగ్రెస్ ఆలోచనలను చేర్చే వేదికగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు..

# హైదరాబాద్లో నిర్వహించిన ఓపెన్ టైక్వాండో ఛాంపియన్షిప్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** అందులో జనగామ జిల్లాకు చెందిన టైక్వాండో స్టూడెంట్స్ పాల్గొని మెడల్స్ సాధించినవారు. జనగాం జిల్లా టైక్వాండో సెక్రెటరీ మాస్టర్ ఎండి.అబ్బాస్ మాట్లాడుతూ మెడల్ సాధించిన స్టూడెంట్స్ కి కంగ్రాట్యులేషన్స్ చెప్పి జనగామ జిల్లా పేరుని స్పోర్ట్స్ లో మంచి గుర్తింపు తీసుకొస్తున్న స్టూడెంట్స్ కి అభినందించారు ఇంకా భవిష్యత్ తరాల్లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు. మెడల్ సాధించిన వారి క్యోరుగి గోల్డ్ మెడల్ బానోతు సంతోష్ కుమార్, పంగ సుప్రియ, కొయ్యల సుకుమార్, దామెర రోహిత్, సిల్వర్ మెడల్ సాధించిన నందిని, బ్రాంచ్ మెడల్ సాధించిన కొప్పుల దేవాన్ష్, వాతల చరణ్జిత్, పుంసే విభాగంలో గుర్రం రితీష్, కే. అనన్య గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. కోచ్ సిహెచ్ అనూష కోచ్ మెరుగు క్రాంతి, నీ అభినందించారు

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా 27-08-2025 నుండి 06-09-2025 వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మరియు నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు స్టేషన్ లో కలిసి పర్మిషన్ తీసుకుని మండపాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా దూడ శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రిక పకటనలో తెలిపారు.

## కవ్వంపల్లి రాజేశం కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు ప్రజా ప్రతినిధులు



**సామాన్యుడి అస్త్రం న్యూస్ కరీంనగర్ :** మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం గారు ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించేందుకు పలువురు ప్రజా ప్రతినిధులు విచేశారు. ఈ సందర్భంగా బీసీ రవాణాశాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీ వెలిచాల రాజేందర్ రావు మానకొండూర్ లోని వారి నివాసానికి చేరుకొని, రాజేశం కుటుంబానికి సంతాపం తెలిపారు. వారు రాజేశం అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి కుటుంబానికి కావాల్సిన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

## భారీ చోరీ.. కంటైనర్ నుంచి 255 ల్యాప్టాప్లు మాయం



**సామాన్యుడి అస్త్రం బాపట్ల :** బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద భారీ చోరీ జరిగింది. ముంబయి నుంచి చెన్నైకి ఒక కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను తరలిస్తున్న ఓ కంటైనర్లోని 255 ల్యాప్టాప్లను దుండగులు అపహరించారు. చిన్న కొత్తపల్లి వద్ద కంటైనర్ అలారం బ్రేక్ అయినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అప్పటికే లారీ డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. చోరీకి గురైన ల్యాప్టాప్ల విలువ సుమారు రూ.1.85 కోట్లు ఉంటుందని వెల్లడించారు.

## తుమ్మ రామయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి

అంతిమయాత్రలో పాడేమోసిన నర్సారెడ్డి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సీనియర్ కాంగ్రెస్ నేత, తుమ్మ రామయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మండలం దాచారంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు తుమ్మ కనకయ్య, తుమ్మ శ్రీనివాస్ లను ఓదార్చడంతో పాటు పార్టీ అభివృద్ధికి రామయ్య అందించిన సేవలను గుర్తు చేశారు. వారి కుటుంబం కాంగ్రెస్ పట్ల అంకితభావంతో ఉందని, ఎంతో నిబద్ధత కలిగిన వారు ఇప్పటికీ పార్టీ కోసం కష్టపడుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రామయ్య అంతిమయాత్రలో నర్సారెడ్డి పాల్గొని పాడె మోయగా, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, మండల పార్టీ బాధ్యుడు సుఖేందర్ రెడ్డి, నాయకులు రామచంద్ర రెడ్డి, చిన్నారెడ్డి, గోపాల్ రెడ్డి, బూరుగుపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో దొంగతనం



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** ప్రకాశంజిల్లా కంభం మండలం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల షిరిడిసాయి నగర్ కు పోయేదారిలో నిన్న ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. ఈ ఘటన ఈరోజు సోమవారం వెలుగులోకి వచ్చింది. కంభం పట్టణానికి చెందిన మట్టెమల్ల. భాస్కర్, ఝాన్సీ ప్రత్యేక పనుల నిమిత్తం నిన్న ఉదయం వేరే ఊరికి వెళ్లారు. సోమవారం తిరిగి ఇంటికి వచ్చారు. తలుపులు ఉండడం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువా పగలగొట్టారు. అందులోని రెండు తులాల బంగారం, పది తులాల వెండి, 15వేల నగదు దోచుకెళ్లారు. వ్యక్తిగత పనుల నిమిత్తం భాస్కర్ వేరే ఊరికి వెళ్లిన సమయంలో చోరీ జరిగింది.

# చాలి చాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్న చెత్త సేకరణ కార్మికులు

- చెత్త సేకరణ కార్మికులకు పనిముట్లు చేతి గ్లౌస్ మూతికి మాస్కులు డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవల్స్, చెప్పుల తోపాటు పలు సౌకర్యాలు కల్పించాలి

- మున్సిపల్ వర్కర్స్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితం రెయిన్ కోట్ల పంపిణీ చేసిన నగర పాలక సంస్థకు ధన్యవాదాలు.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఏ ఐ టి యు సి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు నగర పాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన సోమవారం రోజున వాటర్ ట్యాంక్ ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికుల కు చేతికి గ్లౌస్ లు మూతికి మాస్కులు డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవల్స్, చెప్పులు ఇతర పని ముట్లు ఇవ్వాల్సి ఉండగా చాలా కాలం నుండి ఇవ్వడం లేదని, వీరికి సరైన సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే అవి లేక అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కావున వెంటనే రక్షణ గా వారికి కావాల్సిన వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ పారిశుద్ధ్య విభాగం అధికారులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రతి డివిజన్ లో ఇంటింటికి చెత్త సేకరణ చేసే కార్మికులకు అదనంగా రోడ్లను ఊడవడం, చెత్త బండ్ల పై వెళ్ళడం, కాలువలు ఇతర పనులు అధికారులు చెప్పడం వల్ల వారు అధిక పని భారం వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, కావున చెత్త సేకరణ చేసే కార్మికుల కు వేతనాలు అతి తక్కువ గా ఇవ్వడం వల్ల పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారికి ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదని, చాలిచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని, పని చేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చట్ట బద్ధమైన సౌకర్యాలు, వేతనాలు చెల్లించాలని, డివిజన్ల సంఖ్య పెరిగినందున కార్మికుల సంఖ్యను పెంచాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఆరోగ్యం కుదుట పడినందున తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా డివిజన్ లలో పని చేస్తున్న కార్మికుల ను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, వారిని మానసిక వేదింపులకు గురి చేయకుండా సమయ పాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్రంలో తొలగించిన దివ్యాంగుల పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలి

కూటమి ప్రభుత్వంలో సంపద సృష్టి అంటే దివ్యాంగుల పెన్షన్ తీసేయడమా???

ఇచ్చిన సూపర్ సిక్స్ వంటి హామీలు అమలు చేయలేక దేవుడు చిన్నచూపు చూసిన దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

ఆ దివ్యాంగుల ఉసురు తగిలి కాటికి కాలు చాచి ఉన్న చంద్రబాబు నాయుడు గారు నరకానికి పోవడం తథ్యం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఇటీవల రీ వెరిఫికేషన్ పేరు చెప్పి రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల పెన్షన్లన్నీ తొలగిస్తున్న కూటమి ప్రభుత్వం తీరుపై ఈరోజు అమలాపురం కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న దివ్యాంగులకు సంఘీభావం తెలియజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు. అనంతరం దివ్యాంగులు అందరి తరపున అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కు తొలగించిన దివ్యాంగుల పెన్షన్లు అన్ని పునరుద్ధరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ ఇంచార్జ్ పినిపే విశ్వరూప్ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అమలాపురం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి జడ్పీటీసీలు ఎంపీపీలు, ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం......

గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసి శ్రీనివాస్ అన్నారు గజల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగిన అనేక రంగాల్లో ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పతనం అంచుకు తీసుకు వచ్చిందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పాటు కాగానే మెజారిటీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని స్థిరీకరించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ధృడ సంకల్పంతో కేసీఆర్ గారు అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు ముఖ్యంగా వ్యవసాయాన్ని స్థిరీకరించేందుకు రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలోనే 24 గంటల నాణ్యమైన విద్యుత్తును పంట పొలాలకు ఉచితంగా అందించారన్నారు అదేవిధంగా కల్తీ లేని నాణ్యమైన విత్తనాల్ని ఎరువుల్ని సకాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కాలేశ్వరం పాలమూరు రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టు నిర్మాణంతో రైతాంగానికి సాగునీటి అవసరాలని తెలంగాణలో అన్ని గ్రామాల ప్రజలకు సురక్షితమైన మంచినీటి అవసరాలను తీర్చేందుకు కెసిఆర్ గారు అహర్నిశలు శ్రమించారన్నారు. దాని ఫలితంగానే తెలంగాణలో విపరీతమైన సాగు విస్తీర్ణం పెరిగి వరి సాగులో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదిగిందన్నారు. కెసిఆర్ ఎంతో ముందు చూపుతో ఎరువుల విషయంలో అయినా పంట కొనుగోలు విషయంలో అయినా కరోనా లాంటి కష్టకాలంలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాల్ని గ్రామస్థాయిలోనే కల్పించడం జరిగిందన్నారు. మార్పు పేరుతో ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మార్కు మార్పును రైతాంగానికి చూపిస్తుందన్నారు పదేళ్లుగా జాడాలేని ఎరువుల కోసం పడిగాపులు క్యూ లైన్లు పోలీస్ పహారాలు లాఠీ చార్జీలు ఇవాళ తెలంగాణలో నిత్య కృత్యమైనాయన్నారు. కెసిఆర్ హయాంలో కడుపునిండా తిని కంటినిండా నిద్రపోయిన రైతు తిరిగి నేడు అర్ధరాత్రి కరెంటు కోసం అటు ఎరువుల కోసం కాపలా కాసే పరిస్థితిని రేవంత్ సర్కార్ తీసుకువచ్చిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంటే పట్టింపేలేదని వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనే లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రతి చోట ఎరువుల కోసం నిత్యం రైతాంగం అవస్థలు పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తూ మొద్దు నిద్రపోవడం శోచనీయమన్నారు. కరోనా లాక్డౌన్ సమయంలో కూడా ఎక్కడ ఎరువుల సరఫరా విషయంలో కానీ పంట కొనుగోలు విషయంలో కానీ రైతుబంధు అమలు చేయడం విషయంలో కానీ ఎక్కడ చిన్న గ్యాప్ రాకుండా నిరంతరం కేసీఆర్ గారు పర్యవేక్షిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని గుర్తు చేశారు. నేటి ప్రభుత్వం ముందు చూపు లేకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తూ వ్యవసాయాన్ని కుంటుపరిచే చర్యలకు దిగడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని ఇవాళ గ్రామాల్లో తిరిగి ఆర్థిక సంక్షోభం రావడానికి రేవంత్ ప్రభుత్వ మూర?పు చర్యలే కారణమన్నారు. బడే బాయ్ చోటే బాయ్ బంధాన్ని నేను సుస్థిరం చేస్తానని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎందుకు యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సరైన సంప్రదింపులు జరపడం లేదని, ఎందుకు తగినంత యూరియా తీసుకురావడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. పుట్టినరోజు కానుకగా ఇచ్చేంత ప్రియంగా యూరియా బస్తా ను మార్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదేనని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని వెంటనే యూరియా సరఫరా మెరుగు పరచాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో రైతుల చేతుల్లో ఈ ప్రభుత్వానికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు.రైతులు ఒకవైపు ఎరువులు దొరకక బాధపడుతుంటే మరోవైపు రైతు కుటుంబాలలో డెంగీ,విష జ్వరాలతో లక్షలాది రూపాయల ఖర్చుతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ అంతా చిన్నభిన్నం అయిందని తెలంగాణాలో ప్రతీ కుటుంబం ఈ ప్రభుత్వంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు శివ కుమార్, ఉమర్, నిజామోద్దీన్ తదితరులు ఉన్నారు.

## మణుగూరు మండలం తిర్లాపురంలోని జిసిసి పెట్రోల్ బంక్ లో ఫోన్ పే వాడె విధంగా చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్లో ఈరోజు జరిగిన గ్రీవెన్స్ లో వినతి పత్రం సమర్పించిన సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్ఓ కి వినతి పత్రాన్ని అందజేశారు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని తిర్లాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని జిసిసి పెట్రోల్ బంక్ లో ఫోన్ పే లేకపోవడంతో టూ వీలర్, మరియు దూర ప్రయాణాలు చేసే ఇతర వాహనదారులు అనేక ఇబ్బంది పడుతున్నారని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగే గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేసి వినియోగదారులు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. డీజిల్, పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులు ఫోన్ పే సౌకర్యం ఎందుకు లేదని అడిగితే, పొంతన లేని సమాదానం చెప్తున్నారని అన్నారు. ఈ విషయమై వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న పెట్రోల్ బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, తక్షణమే ఫోన్ పే,గూగుల్ పే లాంటి సదుపాయాలు కల్పించాలి అని ట్రైబల్ వెల్ఫేర్ జీసీసీ అధికారిని ఆదేశించారు. అదే విధంగా డిఎస్ఓ పెట్రోల్ బంక్ మేనేజర్ కి మెమో జారీ చేశారు. మళ్ళీ ఇలాంటి సమస్యలు రిపీట్ అవకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ కె వసుంధర దేవి




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** వరంగల్ వాయిస్ హన్మకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందిస్తు, ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలను బలోపేతం చేయాలని ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రెటరీ, వరంగల్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కే వసుంధర దేవి అన్నారు.. సోమవారం హనుమకొండ జిల్లాలోని కమలాపూర్, పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆమె సందర్శించారు.. ఈ సందర్భంగా కళాశాలలో శానిటేషన్,స్పోర్ట్స్ మెటీరియల్,మైనర్ రిపేర్ల గురించి ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. అనంతరం ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రెటరీ, వరంగల్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కే వసుంధర దేవి మాట్లాడుతూ... కళాశాల అభివృద్ధి కోసం ఇంటర్ బోర్డు మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించుకుని, శాశ్వత ప్రాతిపాదికన అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు.. అధ్యాపకులు మెరుగైన విద్యా ప్రమాణాలను పాటిస్తూ, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేలా తగు విధానాలు పాటించాలని సూచించారు... ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లు మాధవి, సంపత్ కుమార్, జీజేఎల్ఏ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ శ్రీనివాస్ రెడ్డి,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలోనే పీఎం శ్రీ పథకాన్ని కొనసాగించాలి

ఫేస్ క్యాప్చర్ ను రద్దు చేయాలని సీఐటీయూ ధర్నా



**సామాన్యుడి అస్త్రంగుండాల :-** స్థానిక గుండాల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు పీఎంశ్రీ పథకాన్ని అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలని,గుండాల మండలంలోని గ్రామాలలో ఫోన్ సిగ్నల్ సరిగా లేక పోవడం వలన సిగ్నల్ ఉన్న గుట్టల పైకి నానా అవస్థలుపడి వెళ్ళ వలసి వస్తుందని లబ్ధిదారులు తీవ్రంగా వ్యతిరేకోస్తున్నారని అంగన్వాడీ వ్యవస్థపై ప్రజలలో నమ్మకం సక్కగిల్లుతుందని, ఈ ఫేస్ క్యాప్చర్ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీటు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, అంగన్వాడీ జిల్లా నాయకురాలు పాయం సారమ్మ గుండాల మండల నాయకులు, జవ్వాజి పద్మ, దనమ్మ, శారద, కౌసల్య, సరోజ, విజయ,సులోచన,రమాదేవి, సాంబలక్ష్మి,పూలమ్మ,వెంకటమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ కేసులో నలుగురికి జైలు శిక్ష



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్ నగరంలోని బస్టాండ్ ఎదురుగా గల శ్రీసాయి మెస్ లో శనివారం అర్ధరాత్రి న్యూసెన్స్ చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించిన నలుగురికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ బి.రఘుపతి తెలిపారు. జంగిటి విశాల్,బజ్జుల్వర్ గోవింద్,సందనాల సాయికుమార్,కాలే నవనాథ అనే నలుగురు వ్యక్తులు న్యూసెన్స్ చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించారని తెలిపారు. సిటీ పోలీస్ ఆక్ట్ కింద వారపై కేసు నమోదు చేసి మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జీ ముందు హాజరు పరుచగా ఒక్కొక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా న్యూసెన్స్ చేస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రెవిన్యూ సిబ్బందా మజాకా..

**చేయి తడపనిదే కాగితం కదలదు**

**ఆమ్యమ్యాలు లేనిదే పని జరగదు**

**రైతుల వద్ద, ప్రజల వద్ద డబ్బులు అడిగే స్టైలే వేరు**

**పిటి రౌండప్ కోసం ఎకరాకు ఏకంగా లక్షన్నర డిమాండ్**

**ఫరూక్ నగర్ 'రెవెన్యూ'లో అవినీతి బాగోతం..**

**భూ సమస్యల పరిష్కారానికి రూ.లక్షల్లో డిమాండ్**

**రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందన్న ఆరోపణలు**







**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల అక్రమ రిజిస్ట్రేషన్లు, సిబ్బంది చేతివాటం, అనేక ఘటనల్లో పట్టుబడే సిబ్బంది సంఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొందరు సిబ్బంది లంచాన్నీ ఖరీదైనదిగా మార్చేశారనే చర్చ నడుస్తున్నది. కొన్ని సందర్భాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం ఎకరాకు రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. దీంతో అధికారుల తప్పిదం వల్లనో, సాంకేతిక కారణాల వల్లనో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించుకోవడం రైతులు, భూ హక్కుదారులకు తలకుమించిన భారంగా మారింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కొన్ని కార్యాలయాల పరిస్థితి ఒకలా ఉంటే హెడ్ క్వార్టర్ ఫరూక్ నగర్ మండల కార్యాలయంలో ఇదే పరిస్థితి నెలకొన్నది. భూ సమస్యల పరిష్కారానికి, రైతులకు మెరుగైన సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా.. కొందరు అవినీతి సిబ్బంది వల్ల రెవెన్యూ శాఖ బద్నాం అవుతున్నదనే చర్చ నడుస్తున్నది. ఇటీవల చిలకమర్రి కి చెందిన నర్సింహారెడ్డి మరో మహిళా భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేసిన ఉదంతంలో ఈ కార్యాలయంలోనే కొందరు చక్రం తిప్పారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటన తర్వాత ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ పార్థసారథి సుదీర్ఘ సెలువుపై వెళ్ళిపోయారు. ఆ తరువాత మొత్తం కార్యాలయ వ్యవహారాలన్నింటిని డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ బుజస్కందాలపై పడింది. ముఖ్యమైన అధికారి రెగ్యులర్ గా లేకపోవడంతో సిబ్బంది ఇష్టా రాజ్యాంగ మారింది.

**ఎకరాకు రూ. లక్ష వరకు..**

ఇటీవల మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతులు తమ కుటుంబ సభ్యులకు చెందిన భూ వ్యవహారంలో పిటి రౌండప్ చేయడానికి ఓ 10 ఎకరాల కోసం కార్యాలయాన్ని ఆశ్రయించారు. అక్కడ ఓ సిబ్బంది ఎకరాకు లక్షన్నర డిమాండ్ చేశారు. దీంతో ఆ భూమి ఓ బిజెపి అగ్ర నాయకుడికి చెందిందని ఆయన వద్ద లక్షణాల లంచం అడిగితే ఎలా అని ప్రశ్నించిన సిబ్బందికి అలా అయితే మీరే చూసి ఇవ్వండి ఎకరాకు లక్ష చేసుకోండి అంటూ డిస్కౌంట్ కూడా ఇవ్వడం గమనర్హాం. పైగా సదరు సిబ్బంది విషయం బయటికి ఒకగా కొంతమంది రాజకీయ నాయకులతో మీడియా ప్రతినిధులకు ఫోన్లు కూడా చేయించడం బట్టి అర్థం అవుతుంది. మాకు కూడా బ్యాక్ గ్రౌండ్ ఉంది ఎవరు ఏం చేయలేరు మేము కూడా పొలిటికల్ గా సపోర్ట్ తీసుకుంటాం అంటూ ఓ ప్రజా ప్రతినిధి పేరు ఏకంగా రెవిన్యూ సిబ్బంది చెప్పడం గమనార్హం.

**లీడర్ చెప్పినా..**

బిజెపి లీడర్ భూమికి సంబంధించి పిటి రౌండప్ కోసం ఆశ్రయించగా ఎకరాకు లక్షణాల డిమాండ్ చేసి చివరకు చూసి ఇవ్వమనండి అంటూ కుప్పమనసులు చేసుకున్న రెవెన్యూ అధికారి తీరు పై అధికారులకు కూడా తెలియ వచ్చింది. సదరు లీడర్ మీడియా ప్రతినిధి దృష్టికి తీసుకురాగా ఈ విషయం బయటకి పొక్కింది.

ఇటీవల ఒక వ్యక్తి డేటా కరెక్షన్ కోసం అప్లయ్ చేసుకున్నాడు. దరఖాస్తును పరిశీలించమని తనకు తెలిసిన రెవెన్యూ సంఘం లీడర్ తో సదరు మండల అధికారికి ఫోన్ చేయించుకున్నాడు. అయితే సదరు సిబ్బంది రిపోర్ట్ రాసి 'డిమాండ్' చేయడం విశేషం. ఇటీవల ఓ దరఖాస్తు పరిశీలనకు ఎంతో ఒత్తిడి తీసుకొస్తే.. రికార్డులు రాసి సరి చేయాల్సిన పనికి ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. కానీ రిపోర్టు మాత్రం పెండింగు పెట్టారు. 'రిపోర్ట్ తయారు చేస్తాం. కానీ మీరు ఏం నిర్ణయించుకున్నారు' అని దరఖాస్తుదారుడికి అడిగారు. 'నిర్ణయం మీదే కదా. న్యాయం జరిగేటట్టు మీరే రిపోర్ట్ రాయాలి' అని బాధితుడు రిప్లయ్ ఇచ్చాడు. ఏం నిర్ణయించుకున్నారన్న ప్రశ్న అంతర్లీనం ఎవరికైనా అర్థమవుతుంది. ఐఏఎస్ అధికారులు ఫోన్ చేసినా న్యాయమైన ఫైళ్లను పరిశీలించేందుకు కొందరు ఆఫీసర్లు ససేమిరా అంటున్నట్టు సమాచారం. అదేవిధంగా బూర్గులలో ఓ వివాదాస్పద వ్యవహారంపై పంచనామా జంపిన సదర సిబ్బంది సాక్షుల ముందే సంతకాలు చేసి రిపోర్టు ఇవ్వాల్సి ఉండగా మరి సదరు సిబ్బంది ఎందుకు రిపోర్ట్ ఇవ్వకుండా సంతకాలు చేయకుండా ఆపారు వారికే తెలియాలి.

**రిజెక్ట్.. కాలయాపన**

రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలో సిబ్బంది చేసే ప్రతి పనికి కాలయాపన జరుగుతుంది. దీని వెనుక పెద్దతతంగమే నడుస్తుంది. అడిగినని డబ్బులు చెల్లిస్తే వెంటనే పనులు చకచగా జరిగిపోతాయి చిన్న కాగితం కూడా బయటికి రావాలంటే సిబ్బంది చేయి తడపాల్సిందేనని బాధితులు అంటున్నారు. గతంలో ఇందులో పనిచేసే ఉద్యోగి పై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ విచారణ పేరిట కాలయాపన చేయడంతో ప్రస్తుతం అదే సిబ్బంది రికార్డుల విషయంలో తారుమారు చేస్తూ యదేచ్ఛగా కొనసాగుతున్నట్లు సమాచారం. మరో మహిళా సిబ్బంది అనేక పనులు చేయాల్సి ఉండగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ తర్వాత బేరాలు కుదుర్చుకొని బయట వ్యక్తితో పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో సిబ్బంది ఇలాగే వ్యవహరిస్తే అతనిపై ఆరోపణలు రాగానే స్థానిక ఆర్డిఓ సరిత స్పందించి వెంటనే అతన్ని ఇతర మండలానికి బదిలీ చేశారు. ప్రస్తుతం మరో ఉద్యోగిని కూడా ఇదేవిధంగా వ్యవహరిస్తుండడంతో ఆర్డీవో ఇలాంటి చర్యలు తీసుకుంటారని ప్రజలు బాధితులు ప్రశ్నిస్తున్నారు. పెద్ద పెద్ద లీడర్లకు కూడా డిస్కౌంట్లు ఇచ్చి లంచాలు పుచ్చుకునే స్థాయికి ఫరూక్ నగర్ మండల కార్యాలయం ఎదిగింది. పైగా తమకు పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉంది అంటూ పేర్కొనడం గమనార్హం. డబ్బులు ఇస్తేనే సకాలంలో పనులు జరుగుతాయి ఇవ్వకపోతే కాలాయాపన రిజెక్ట్ ఇతర కారణాలు చూపిస్తారు. చిల్లిగవ్వ ఆయా పై లలో రాలేదు అంటే ఆ తర్వాత సమస్య పరిష్కారంపై ఫాలో అప్ చేయడం సిబ్బంది మానేస్తారు. రైతులకు న్యాయం చేసేందుకు అధికారులు మానవతా దృక్పథంతో ఫాలో చేసి పరిష్కరించేందుకు కృషి చేయాలి. కానీ రిపోర్ట్ పంపామని చేతులు దులిపేసుకుంటారు. ఏండ్లుగా పదుల సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇలాంటి కేసులు ఎన్నెన్నో ఉన్నాయి. బాధిత రైతులకు అండగా నిలవాల్సిన కింది స్థాయి అధికారులు కాలయాపన చేయడానికే మొగ్గు చూపిస్తున్నారు. కేవలం ఒక్క అధికారి ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి ఇటీవలే బదిలీలు జరగగా నాగయ్య ఇక్కడ తాసిల్దారుగా వచ్చారు. ప్రస్తుతం పరిస్థితి మారుతుందా లేదా చూడాలి ప్రతి పనికి పైసలు అడుగుతున్నారని మండల రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణలు మిన్నంటాయి. ఒక్క పీటీ రౌండప్ కోసమే ఎకరాకు లక్షల అడిగి కొంత డిస్కౌంట్ ఇస్తామని చెప్పిన సిబ్బంది తీరుపట్ల వివాదం రేగుతుంది. సదరు బాధితుడు ఫోన్ చేసి మీడియాకు ఈ విషయం తెలిపారు. ఇంత బరితెగించి డబ్బులు అడగడం ఎందుకు? లక్షలాది రూపాయలు రైతుల వద్ద ఉంటాయా..? మార్కెట్లో ఉన్న భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రతి పనికి ఇంత పైసా అని వసూలు చేస్తున్నారని చెప్తున్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే కార్యాలయ సిబ్బంది తమ హస్తవాటాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు మిన్నటుతున్నాయి

# మట్టి గణపతులను సిద్ధం చేస్తున్న రామకోటి రామరాజు దంపతులు

**20 సంవత్సరాలకు పైగా మట్టి గణపతుల పంపిణి**

**పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రామకోటి సంస్థ శ్రీకారం**

**మట్టి గణపతుల తయారిలో నీలమైన రామకోటి రామరాజు కుటుంబం**

**పంపిణికి సిద్ధంగా ఉన్న మట్టి గణపతులు**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదని భక్తుల కోసం శ్రీరామకోటి భక్త సమాజాన్ని స్థాపించి గత 26 సంవత్సరాలనుండి ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాపిస్తూ ముక్తి మార్గాన్ని చూపిస్తున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు అనే రామభక్తుడు. వినాయక చవితి పండుగ శుభ సందర్భంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారుచేసి భక్తులకు ఉచితంగా పంపిణి చేస్తున్నారు. గత 21సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత అని ప్రచారాన్ని కరపత్రాల ద్వారా తెలియజేస్తూ మట్టి గణపతులను అందిస్తున్నారు రామకోటి రామరాజు. మొదటిగా 20 మట్టి గణపతులను పంపిణి చేశానని అంచలంచెలుగా మట్టి గణపతిని తీసుకపోయే భక్తులు పెరగడం వల్ల ప్రతి సంవత్సరం మట్టి గణపతుల పంపిణి సంఖ్య పెరిగిందని తెలిపారు. రామకోటి రామరాజు భార్య కూడా మట్టి గణపతుల తయారీలో నిమగ్నమయ్యారు. కుమారులు కూడా మట్టి గణపతులకు పంపిణిలో భాగస్వాములవుతున్నారు. రామకోటి రామరాజు భక్తి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకె సాధ్యమైదన్నారు.

# జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం అందజేయడం జరిగింది

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య మాట్లాడుతూ జనగామ పట్టణంలో త్రాగునీరు కోసం పైపులేని వేసినప్పటికీ నీరు మురికిగా రావడం వల్ల ఉపయోగం లేకుండా పోతుంది. ఇప్పటివరకు వాటర్ ప్లాంట్ మీద ఆధారపడడం ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది గుంతలమయమైనా రోడ్లు, మురికి కాలువలు, దోమల సమస్య చెత్త సేకరణలో ఆలస్యం, చాలా వీధిలో లైట్లు పనిచేయకపోవడం రాత్రి పూట ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నవి. అదేవిధంగా కోతుల బెడద వీధి కుక్కల బెడద విపరీతంగా ఉన్నది చిన్నపిల్లల బయట ఆదుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. మొబైల్ కేబుల్ ఇష్టానుసారంగా గుంతలు తీయడం వలన పాదాచార్లకు 2 వీలర్స్ బైక్ లకు ఇబ్బందిగా ఉంది జనగామ మున్సిపల్ పరిధిలో చాలా ప్రాంతాలలో అనేక సమస్యలు ఉన్నందున తక్షణమే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేసారు. బీజేపీ నాయకులు సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దోజు జగదీష్, తోకల హరీష్ పట్టణ ఉప అధ్యక్షులు బింగి రమేష్ ఓబీసీ జిల్లా నాయకులు కాసుల శ్రీనివాస్ ఏనుగుర్ల భాస్కర్, బీజేవైఎం నాయకులు రాఘతర్ సింగ్, రాజు మొదలగువారు పాల్గొన్నారు.




## ఎంపీ అర్వింద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శ్రీ దుర్గాదేవి ఆలయంలో పూజలు



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ :** శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయంలో అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి సందర్భంగా అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ తెలంగాణ లో ఫైర్ బ్రాండ్ నిలిచారన్నారు. ఎంతో మంది పసి పిల్లల ప్రాణాలు కాపాడుతూ వాళ్ళకి అండగా నిలబడ్డారు అన్నారు. భారతదేశం లో నే ఏ నాయకుడు చేయని పని అర్వింద్ ధర్మపురి నిర్వహిస్తున్నారని, అందులో ముఖ్యంగా బూత్ కార్యకర్తల కోసం సంక్షేమ నిది ఏర్పాటు చేసి ఎంతో మంది కార్యకర్తల కు నేనున్నను అని భరోసా కల్పిస్తున్నారని తెలియజేశారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సుల తో ఎంపీ ఉన్నత స్థానం లో ఉండాలని అమ్మవారి ని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధాత్రిక వేణుగోపాల్,లవంగ సదశివా, ధాత్రిక రాజేందర్,గంగోనె శ్రీనివాస్,దయవార్ గంగాధర్,గంగోనె రాజు,భక్తులు పాల్గొన్నారు.

## ధర్మారం లో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**సామాన్యుని అస్త్రం ధర్మారం :** ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండలంలోని వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బిందేశ్వర్ మండల్ ప్రసాద్ జయంతి ఉత్సావాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దపెద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి తోడేటి రాజలింగయ్య మదన్ మోహన్ కొమ్మ లచ్చయ్య వికలాంగుల సంఘం నాయకులు చేపూరి శేఖర్ చింతపండు శేఖర్ తమనవేని హరీష్ భాస్కర్ గౌడ నరసింహ గంగాధర రమేష్ ఆవుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో రాత్రి వేళ హుక్కా తాగుతున్న విద్యార్థులు..

**యూట్యూబ్ లో చూసి తయారీ..**






**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు.. అంటేనే ఇంటి దగ్గర సరైన పరిస్థితులు లేవని.. చదువుకునేందుకు వీలుగా లేదని అర్థం.అందుకే బిడ్డలకు దూరంగా ఉండాల్సి వస్తుందని తెలిసినా.. చాలా మంది తల్లిదండ్రులు.. పిల్లల భవిష్యత్తు కోసం హాస్టల్‌లో వేస్తుంటారు. మరి కొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ప్రభుత్వ హాస్టల్‌లో ఉంచి పిల్లలను చదివిస్తుంటారు. పిల్లల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు ఇంతలా ఆలోచిస్తుంటే.. మరి బాగా చదువుకోవాల్సిన పిల్లలు ఏం చేస్తున్నారు. చదువు సంగతి పక్కన పెట్టి చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట్ లోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో కొందరు విద్యార్థులు హుక్కా కు అలవాటు పడ్డారు ఏకంగా యూట్యూబ్ లో చూసి అవసరమైన సామాగ్రి ఆన్లైన్ లో తెలిసిన వారి నుంచి సమకూర్చుకొని స్వయంగా హుక్కా తయారు చేశారు. హాస్టల్లో ఉండే కొత్తపేటకు చెందిన ఇంటర్ విద్యార్థికి షాద్నగర్లోని ఓ హోటల్ లో పనిచేసే మిత్రుడు ఉన్నాడు ఇతని ద్వారా ఉక్కా పిల్చడం అలవాటు చేసుకున్నాడు. మరో ఇద్దరు విద్యార్థులకు అలవాటు చేశాడు. అలా పదో తరగతి లోపు చదువుతున్న 20 మంది ఉక్కాకు బానిసలుగా మారారు.. ఇదంతా ఓ నాలుగో తరగతి విద్యార్థి గమనించగా అతడిని కొట్టి బలవంతంగా తాగించారు విషయం తెలుసుకున్న వార్డెన్ ఇద్దరు విద్యార్థులకు హాస్టల్ నుంచి ఇంటికి పంపించారు. ఈ క్రమంలో రాత్రి ఉక్కా పిలిచేందుకు గుర్తుతెలియని వ్యక్తి హాస్టల్ గోడ దూకి విద్యుత్ దీపాలు ఆర్పివేశారు.. దీంతో మిగిలిన విద్యార్థులు రాత్రంతా భయం భయంగా గడిపారు.. ఇట్టి విషయాన్ని హాస్టల్ సిబ్బందికి తెలియజేయగా హాస్టల్లో హాస్టల్లో తనిఖీ చేయక హుక్కా మిషన్ తో పాటు సామాగ్రి లభించాయి.. ఇంటర్ విద్యార్థిని పోలీస్ స్టేషన్కు తరలించినట్టు విశ్వసనీయ సమాచారం..

# డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య మృతి సాహిత్య సామాజిక రాజకీయరంగాలకు తీరని లోటు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లాకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య అకస్మిక మరణం సాహిత్య, సామాజిక రాజకీయరంగాలకు తీరని లోటని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక పేర్కొంది సోమవారం జనగామలో ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకట రాజయ్య జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలం అంకుషాపురం గ్రామానికి చెందిన వారు, వీరు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ పని చేశారు. అంతర్జాతీయ యోగా గురువు, సాధకులు, తెలంగాణ రాందేవ్ బాబాగా పిలుస్తారు. మంచి ఉపన్యాసకులు, సుమారు 50 పుస్తకాలు రాసిన గొప్ప రచయిత. తెలంగాణలో అనేక వేదికల పైన ప్రసంగాలు చేసి ఆకట్టుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. వరంగల్, ఖమ్మం, నల్గొండ స్కూటో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేశారు. మాతా అరవింద ప్రియ శిష్యులు, ఉద్యోగ విరమణ అనంతరం న్యాయవాద పట్టా పొంది హైకోర్టు న్యాయవాదిగా కొనసాగుతున్నారు.సాహిత్య, రాజకీయ, సామాజిక రంగాల్లో విశ్లేషకులుగా చక్కని వాగ్దాటి వెంకట రాజయ్య స్వంతం. బిసిలకు రాజ్యాధికారం సాధించాలనే బలమైన సంకల్పంతో కలిగిన ఉన్న వ్యక్తుల్లో ఒకరు వీరి సంపాదకత్వంలో జిల్లా కవుల సాహిత్యంతో జనగాం తపన" అనే కవితా సంకలనం ముద్రించారు. త్వరలో ఆవిష్కరణ చేయాల్సి ఉండగా ఇంతలోనే ఈ దారుణం చోటుచేసుకుంది. వీరి మృతికి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించినవారిలో కవులు, కళాకారులు, కళా,సాహితి సంస్థల ప్రతినిధులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్ ,రెడ్డి రత్నాకర్ రెడ్డి, గంగరాజు శ్రీనివాస్ రావు, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,రాపోలు సత్యనారాయణ, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, మామిండ్ల రమేష్ రాజా, మసురం రాజేంద్ర ప్రసాద్ గుండె కనకయ్య, కె.జగదీశ్వరి, కొట్టె శ్రీలత త్రిపురారి పద్మ బుదారపు లావణ్య దిగోజు శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు

# స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నారు

. . లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ :** స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ అన్నారు. నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, దివ్యాంగుల పాఠశాలలో అందుల ప్రత్యేక పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ నేనొక దివ్యాంగురాలి తల్లిగా చెబుతున్న స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలల్లో, దివ్యాంగులకు మంచి సేవలు అందుతున్నాయని వారు మానసికంగా, సాంస్కృతికంగా, ?విద్యా పరంగా అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. కళ్ళు ఉండి తెలివి లేని వారు, తెలివి ఉండి కళ్ళు లేని వారికి,విద్యను అందిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు జ్యోతి సిద్దయ్య లకు ఆమె అభినందనలు తెలిపారు. అందుల ప్రత్యేక పాఠశాలలో అంద విద్యార్థులు తమ అద్భుతమైన గాత్రంతో ఆలపిస్తున్న పాటలు ఎంతో మధురంగా ఉన్నాయని,? అందరినీ ఆకట్టుకుంటున్నాయని ఆమె కొనియాడారు. దివ్యాంగుల స్వయం సమృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను పోషిస్తున్న సిద్దయ్య జ్యోతిలు నిజంగా అభినందనీయులు అన్నారు. అందులు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ముఖ్యంగా సైన్స్ లో జాతీయస్థాయిలో అంధ విద్యార్థి పాల్గొన్నదని, చెస్ లో రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల అంద విద్యార్థులు బంగారు పతకాన్ని, వెండి పతకాన్ని సాధించారని అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో, యోగాలో అంధ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తున్నారని ఆయన తెలిపారు. గత సంవత్సరం అందులో పాఠశాల విద్యాశాఖ ద్వారా గుర్తింపు పొంది అందులకు సేవల ను అందిస్తుందని, ఇప్పటివరకు తమ పాఠశాలలో చదువుకున్న 30 మంది అంధ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన తెలిపారు. అందుల కోసం ఇంకా తమ సేవలను విస్తృత పరుస్తామని ఆయన తెలిపారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ సభ్యులు సుధా, ఉపాధ్యాయురాలు, అబ్రహం, ఇస్రాత్ బేగం తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ ప్రాజెక్టు కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పేరు చెబితే క్రీడలు గుర్తుకు రావాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్రీడలకు సొంతంగా రూ. 2లక్షల అందజేత

క్రికెట్ కిట్ల కోసం రూ.1లక్ష

చెస్, వాలీబాల్ క్రీడాకారులకు చెరో పాతికవేల డబ్బులు అందజేత

క్రీడలకు ఎమ్మెల్యే కృషినీ అభినందిస్తున్న క్రీడాకారులు



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడల పేరు చెబితే షాద్ నగర్ ప్రాంతం పేరు గుర్తుకురావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో క్రీడలకు సంబంధించి ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. రూ 2 లక్షలు క్రీడాకారులకు నగదు అందజేశారు. క్రికెట్ కిట్ల కోసం షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు కబీర్ మరియు క్రికెట్ కోచ్ చిన్న (రవితేజ)కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో క్రికెట్ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ కిడ్స్ మెటీరియల్ కి 1లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ ప్రాంతానికి చెందిన అథ్లెట్ క్రీడాకారుడు శంకర్ మనకు ఆదర్శం కావాలని సూచించారు.

**చదరంగం క్రీడాకారులకు..**

అదేవిధంగా షాద్ నగర్ చెస్ అకాడమీ నిర్వాహకులు మరియు చెస్ కోచ్ వానరసి జగన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో చదరంగం క్రీడాకారుల ఆధ్వర్యంలో చెస్ బోట్సు టైమర్స్ మెటీరియల్ కి 25వేల రూపాయలు అందివ్వడం జరిగిందనీ జర్నలిస్ట్ జగన్ మీడియా తెలిపారు. క్రీడల కోసం ఎమ్మెల్యే శంకర్ పడే తాపత్రయం తమను ఎంతో ముగ్ధులను చేస్తుందని పేర్కొన్నారు.

**షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ కు సాయం**

షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు వాలీబాల్ కోచ్ ఉస్మాన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు తదితర మెటీరియల్ కోసం రూ.25000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఎవరు మమ్మల్ని ఇలా గుర్తించలేదు**

ఎవరు మమ్మల్ని ఇలా ఆర్థికంగా గుర్తించలేదని తమ అవసరాలకు అనుగుణంగా ప్రోత్సహించలేదని క్రికెట్ క్రీడాకారులు చిన్న చెస్ క్రీడాకారుడు కోచ్ వారణాసి జగన్ అదేవిధంగా వాలీబాల్ కోచ్ ఉస్మాన్ తదితరులు అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రశంసించడమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని అందజేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుంటారని వారణాసి జగన్ పేర్కొన్నారు. పలు సందర్భాల్లో చెస్ క్రీడల కోసం ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అదే విధంగా అన్ని క్రీడలకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 2.75 కోట్లతో మినీ స్టేడియం అత్యాధునికరణ వసతులతో శంకుస్థాపన చేయడం కూడా ఈ ప్రాంత క్రీడాకారులు మర్చిపోలేరని పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

రెండు భాగాలుగా విడిపోయిన తల..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** జిల్లేడు చౌదర్ గూడా మండలం కాసులాబాద్ గ్రామంలోని బైక్ ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో నియంత్రణ కోల్పోయి కొందుర్గు నుంచి కాసులాబాద్ వైపు వస్తున్న బైకును ఢీ కొట్టినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న విశ్వనాథ్పూర్ గ్రామానికి చెందిన శంకరయ్య గౌడ్ తల రెండు భాగాలుగా విడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు.

## లింగగూడెం మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన (ఏ ఎస్ పీ)



**సామాన్యుడి అస్త్రం లింగగూడెం** ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగగూడెం మండల పరిషత్ పాఠశాలను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు మాట్లాడుతూ పాఠశాల దుస్థితి శిథిలావస్థకు చేరి ఉన్నదని ఈ యొక్క పాఠశాల ను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అలాగే మండలంలోని వివిధ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో ఏర్పాటు చేసినటువంటి గుత్తేదారులు అసంపూర్తిగా పనులు చేశారని వాటినన్నిటిని కూడా సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అయిన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు పెండెకట్ల మహేందర్ ఉపాధ్యక్షులు ఈసం లెనిన్ కోశాధికారి అరేం సందీప్ దొర మండల కార్యదర్శి ఈసం శివాజీ సలహాదారులు పెండేకట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి మట్టి గణపతి విగ్రహం అందజేత



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణహిత విత్తన గణపతి విగ్రహాలను సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి మట్టి గణపతి విగ్రహం అందజేసిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వినూత్నంగా మట్టిలో విత్తనాలు కలిపిన గణనాథుని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎన్ సీ సంతోష్ వారి మిత్ర బృందాన్ని అభినందించారు, అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నెలకొల్పకుండా మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అలాగే ప్రత్యేకంగా మట్టిలో వివిధ రకాల చెట్ల విత్తనాలను కలిపి ప్రత్యేకంగా తయారుచేసిన మట్టి గణపతి ప్రతిమలతో పాటు పూజా సామాగ్రి, లడ్డు ప్రసాదం, పూజకు ఉపయోగపడే మంత్రాల పుస్తకం అందజేయడం జరుగుతుందని, విత్తన గణపతిని నవరాత్రులు పూజించిన అనంతరం ఇంటి ప్రాంగణంలో ఒకచోట వినాయక ప్రతిమను నీటిలో నిమజ్జనం చేస్తే అందులో ఉన్న విత్తనాలు మొక్కలుగా మారుతాయని వాటిని సంరక్షించి చెట్టుగా మారేవరకు చూసుకోవాలని, ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# విద్యుత్ స్తంభాలకు కేబుల్, ఇంటర్ నెట్ వైర్ల తొలగింపు

**షాద్ నగర్ విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి**

**షాద్ నగర్ పట్టణంలో పలు విద్యుత్ స్తంభాలకు వైర్ల తొలగింపు**

**కేబుల్, ఇంటర్నెట్ నిర్వాహకులకు షాక్**

**ప్రభుత్వ ఆదేశాలతో కేబుల్ వైర్లను తొలగిస్తున్నట్లు వెల్లడి**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ శాఖ స్తంభాలకు అమర్చిన కేబుల్, ఇంటర్నెట్ కు సంబంధించిన కేబుల్స్, ఇతర పరికరాలను విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నతాధికారుల సూచన మేరకు వీటిని షాద్ నగర్ పట్టణంలో తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ కు తెలంగాణ హైకోర్ట్ ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను ప్రమాదకరంగా కడతామంటే చూస్తూ ఊరుకోమనేలా గట్టిగానే వార్నింగ్ ఇచ్చిన న్యాయస్థానం నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చోట్లలో ఇంటర్నెట్, కేబుల్ సంస్థలకు సంబంధించిన వైర్లను తొలగిస్తున్నట్లు అధికారి తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు విద్యుత్ శాఖ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ఓ సంఘటనలో విద్యుత్ షాక్ తో హైదరాబాద్ లో కొందరు చనిపోయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సాధించిందని అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలో కూడా అనేక విద్యుత్ స్తంభాలకు అనుమతి లేకుండా కేబుల్ వైర్లు ఇంటర్నెట్ వైర్లను పెట్టుకున్నారని ఇష్టానుసారంగా వాటిని చుట్టి ఇతర కార్యకలాపాలకు కూడా ఆటంకం కలిగేలా ఉన్నాయని తెలిపారు. విద్యు శాఖ సిబ్బంది స్తంభాలపై ఎక్కి ఏవైనా మరమ్మత్తులు చేయాలంటే కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిందని సొంత శాఖ పనులు కూడా చేసుకోవడం కూడా కష్టంగా ఉందని తెలిపారు. స్తంభాలకు ఇంటర్నెట్ కేబుల్ వైర్లు చుట్టడం ఆ తర్వాత వాటిని అలాగే వదిలేయడం లాంటి సమస్యలు చాలా ఒప్పందం అవుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాద్ నగర్ పట్టణంలో కేబుల్ వైర్లను విద్యుత్ స్తంభాల నుండి వేరు చేసి తొలగిస్తున్నామని డి శ్యాంసుందర్ రెడ్డి మీడియాకు తెలిపారు.

**అసలేం జరిగింది..?**

ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ స్తంబాలను కేబుల్, ఇంటర్నెట్ వైర్లతో నింపకూడదని హైకోర్ట్ ఇటీవలే ఆదేశించింది. ఇలా విద్యుత్ శాఖ కేబుల్ వైర్స్ తొలగింపుకోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఇప్పటికే కొన్నిప్రాంతాల్లో కేబుల్ వైర్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండగా హైకోర్టు ఆదేశాలతో ఇది హైదరాబాద్ వ్యాప్తంగా జరగనుంది. ఇప్పుడు షాద్ నగర్ లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

**ఎందుకు కేబుల్ వైర్ల తొలగిస్తున్నారు?**

హైదరాబాద్ రామంతాపూర్ లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చేపట్టిన ఊరేగింపు విద్యుత్ ప్రమాదంతో విషాదాంతమయ్యింది. మనుషులు లాగుతున్న రథం విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలి ఐదుగురు మరణించారు... మరికొందరు తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన కేబుల్ వైర్లే కారణమని అధికారులు గుర్తించారు. దీంతో ప్రభుత్వం సీరియస్ యాక్షన్ చేపట్టింది... నగరంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని విద్యుత్ శాఖను ఆదేశించింది. దీంతో హైదరాబాద్ లో కేబుల్ వైర్స్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమయ్యింది. ప్రభుత్వ నిర్ణయంతో కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ కేబుల్ వైర్లు తొలగించడంతో వారి సర్వీసులకు అంతరాయం ఏర్పడటంతో కస్టమర్ల నుండి కంప్లైంట్స్ ఎక్కువయ్యాయి. దీంతో ప్రభుత్వం వైర్ల తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆదేశాలివ్వాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇలా ఎయిర్ టెల్ సంస్థ దాఖలుచేసిన పిటిషన్ (శుక్రవారం) న్యాయస్థానం విచారించింది. ఈ సందర్భంగా రామంతాపూర్ ఘటనను గుర్తుచేస్తూ ఎమోషనల్ కామెంట్స్ చేసిన న్యాయమూర్తి కేబుల్ వైర్ల తొలగింపు నిర్ణయాన్ని సమర్థించారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా.. హైకోర్టు సీరియస్**

విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను వేలాడదీస్తూ, ఇష్టం



వచ్చినట్లు వైర్లను లాగి కనెక్షన్లు ఇచ్చుకుంటామంటే కుదరదని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లను న్యాయస్థానం హెచ్చరించింది. రామంతాపూర్ లో విద్యుత్ షాక్ తో ఐదుగురు చనిపోయిన ఘటనను న్యాయమూర్తి జస్టిస్ నగేష్ ప్రస్తావించారు. పుట్టినరోజునాడే మరణించిన తండ్రికి 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టాడంటూ న్యాయమూర్తి ఎమోషనల్ వ్యాఖ్యలు చేశారు. తండ్రితో కలిసి ఆనందంగా కేక్ కట్ చేయాలనుకున్న బాలుడు కన్నీరుపెడుతూ తలకొరివి పెట్టాడని జస్టిస్ నగేష్ ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. దారుణ ప్రమాదం జరిగి మనుషులు చనిపోతే తమ తప్పేమీ లేదన్నట్లుగా ఎవరికివారు చేతులు దులుపుకుంటే ఎలా? అని జస్టిస్ ప్రశ్నించారు. అమాయక ప్రజల ప్రాణాలు పోయాయి... దీనికి బాధ్యులెవరు? అని పిటిషనర్లను నిలదీశారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు. అందుకే జిహెచ్ఎంసి నుండి లైసెన్స్ తీసుకున్న కేబుల్స్ తప్ప మిగతావి విద్యుత్ స్తంభాలకు ఉంచకూడదని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆదేశించారు..

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత

**సామాన్యుడి అస్త్రం, గుండాల:** రాష్ట్రంలోని పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని బిఆర్ఎస్ పార్టీ గుండాల మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందచేశాము అన్నారు, రాష్ట్రంలో యూరియా కొరతతో రైతాంగం నానాఇబ్బందులు పడుతుంటే రాష్ట్రంలోని మంత్రులు యూరియా కొరత లేదని ప్రకటనలు చేస్తూ రైతులను యామారుస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. సకాలంలో పంటలకు యూరియా లెకపోవడంతో నోటికాడకు వచ్చిన కుడు నెలపాలు అయినట్టు పంట దిగుబడి తగ్గుతుంది, ముఖ్యంగా మొక్కజొన్న పీసులు తిసే సమయంలో యూరియా లేకపోతే చేను ఎర్రబడి ఎండిపోతుంది, అయిన కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని అన్నారు. మండలంలోని రైతులందరికీ ఒకటి రెండు కాకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలను ప్రతి రైతుకు అందించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతాంగాన్ని ఆదుకొని ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా చూసి




రైతాంగానికి సరిపడా యూరియా దిగుబది చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్ట రాములు, అధికార ప్రతినిధి తిరుకొల్లూరి రాము, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, జాడి ప్రభాకర్,పొంబొన సుధాకర్, నాగన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, దుగ్గి జగన్, నరసయ్య, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంధకారం నుంచి వెలుగువైపు: ఉక్రెయిన్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యుద్ధ గాయాలను నయం చేస్తోంది

**కీవ్:** రష్యా–ఉక్రెయిన్ యుద్ధం దెబ్బతీసిన మానసిక వేదన నుంచి బయటపడేందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ట్రామా రిలీఫ్, ధ్యానం,శ్వాసాభ్యాస కార్యక్రమాలు వేలాది మంది సైనికులు, స్థలచ్యుతులు, పిల్లలకు కొత్త ఆశను అందిస్తున్నాయి. సైనికులకు నిర్వహించిన మొదటి శిక్షణ శిబిరాలు హృదయాన్ని కలచివేశాయి. "వారి చేతులు, కాళ్లు గాయాలతో నిండిపోయాయి. కళ్లలో భయం, ఖాళీతనం స్పష్టంగా కన్పించాయి" అని ఒక ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయుడు తెలిపారు. అయితే శ్వాసాభ్యాసాలు నేర్చుకున్న తర్వాత సైనికులు "ప్రశాంతత, భద్రత, స్థిరత్వం"ను అనుభవించినట్లు చెప్పారు. ఉక్రెయిన్ సైనిక నాయకత్వం గురుదేవ్ పనిని అధికారికంగా గుర్తించింది. బెటాలియన్ కమాండర్ స్వయంగా గురుదేవ్‌కు గౌరవ పురస్కారం అందజేస్తూ, "బాంబులు పడితే మేము పోరాడాము, కానీ మాలోని ఖాళీతనం, కోపం, ద్వేషం గురించి ఎవరూ మాట్లాడలేదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సుల తర్వాత మా జీవితాలు మారాయి. గాయాలతో ఉన్నవారే ఇప్పుడు భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేస్తున్నారు" అని పేర్కొన్నారు. అంతేకాక, నాయకత్వ శిక్షణలు కూడా సైన్యానికి సహాయపడ్డాయి. "అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఈ శిక్షణ పెంచింది" అని సైన్యం అభినందించింది. 2014 నుండి సైన్యంలో మోరల్ అండ్ సైకాలజికల్ సపోర్ట్ విభాగంలో పనిచేస్తున్న నటాలియా ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. చిన్న గుంతల్లో దాక్కున్న సైనికుల్లో ఒకరు



భయంతో కదలలేకపోయిన పరిస్థితిని వివరించారు. "అప్పుడు అతనికి విజయ శ్వాస గుర్తొచ్చింది. అది అతని ప్రాణం మాత్రమే కాకుండా మరో నలుగురి ప్రాణాలను రక్షించింది" అని ఆమె తెలిపారు. 2022 నుండి ఇప్పటి వరకు 8,000 మందికి పైగా సైనికులు, స్థలచ్యుతులు, ఆక్రమిత ప్రాంతాల పిల్లలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందారు. వాలంటీర్లు ప్రమాదాలను లెక్క చేయకుండా సేవ చేస్తున్నారు. "అత్యవసరంగా అవసరమైన వారికి తోడుగా ఉండటం మాకు గౌరవం" అని ఒక ఇన్స్ట్రక్టర్ చెప్పారు. యుద్ధం ఎన్నో ప్రాణాలు, కలలను తీసుకుపోయినా, గురుదేవ్ అందిస్తున్నది శాంతి, ఆశ, తిరిగి నిర్మించుకునే శక్తి. "శాంతి అంటే సంఘర్షణ లేకపోవడం కాదు, కరుణ ఉనికిలో ఉండడం" అని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌లో చీకటి నడుమ వెలుగుకి మార్గం చూపుతున్న ఆ కరుణ ఇప్పుడు వేలాది హృదయాలకు ఆధారమవుతోంది.

## సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు నవాతే ప్రతాప్



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజరవేషన్ కల్పించాలని చేపట్టిన సత్య గ్రహ దీక్షకు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా నవాతే ప్రతాప్ మాట్లాడుతూ బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో అదేవిధంగా పార్లమెంట్లో బీసీల రిజర్వేషన్ ని ప్రవేశపెట్టి ఆమోదం పొందినప్పుడే ప్రతిబిసి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. బిల్లు కోసం ఆమోదంవరకు గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని ఆపేది లేదని, నేడు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ బీసీ నినాదం తీసుకుందంటే దానికి ముఖ్య కారణం బిసి ల దళపతి ఆర్ కృష్ణయ్య సుదీర్ఘంగాసంవత్సరాల నుండి పోరాటాల వల్లే నేడు ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు బీసీల వైపు చూస్తున్నారన్నారు. రాబోయే రోజులు బీసీలవే కాబట్టి బీసీలందరూ ఐక్య పోరాటాల వల్లే సాధ్యమవుతుంది కాబట్టి అందరు కూడా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అవధుత్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వల్లకాటి వెంకటేశం, జిల్లా నాయకులు జనార్ధన్, గణేష్,నరేష్,చింటూ శ్రీను, నాగరాజ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి .ఎం.ఎఫ్ .టి గ్రాంట్ లో రెండు తాగునీటి బోర్లు మంజూరు చేసిన రాందాస్ నాయక్

**గోపాల్ రెడ్డి సహకారంతో**



**సామాన్యుడి అస్త్రం వైరా:** పడమట నరసాపురం కాలనీ వాసుల మరియు దేశ్య తండా కాంగ్రెస్ నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి తీవ్రమైన నీటి ఎద్దడితో అల్లాడిపోతున్న కాలనీ కాలనీ వాసులకు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ లేళ్ల వెంకట్ రెడ్డి సహకారంతో, కిన్నెర ముత్తయ్య ఇంటి వద్ద ప్రభుత్వం ద్వారా కింద కొత్త బోర్ పాయింట్ వేయించి, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు, వారి కష్టాల్లో పాలుపంచుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్న గోపాల్ రెడ్డికి రెండు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇవేం దిక్కుమాలిన జోకులు

**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు, వికలాంగులను లక్ష్యంగా చేసుకుని సున్నితత్వం లేని జోకులు వేసిన హాస్యనటులను తీవ్రంగా మందలించింది. ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, హాస్యనటులు సోషల్ మీడియాలో బహిరంగ క్షమాపణలు చెప్పాలని, జరిమానా విధించే అవకాశం కూడా ఉందని ఆదేశించింది.వికలాంగులను లక్ష్యంగా చేసుకుని "సున్నితత్వం లేని జోకులు" వేస్తూ హాస్యం చేసినందుకు సోమవారం సుప్రీంకోర్టు హాస్యనటులపై తీవ్రంగా మండిపడింది. వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని, వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశించింది. వికలాంగుల హక్కుల సంస్థ అయిన ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్య బాగ్చిల ధర్మాసనం విచారిస్తూ ఈ ఈ ఆదేశాలు ఇచ్చారు. హాస్యనటులు సమయ్ రైనా, విపున్ గోయల్, బల్రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలి ఠక్కర్, నిశాంత్ జగదీష్ తన్వర్ తమ స్టాండ్-అప్ కంటెంట్‌లో వికలాంగులను ఎగతాళి చేశారని పిటిషన్‌లో ఆరోపించారు."మీరు కోర్టు ముందు క్షమాపణలు చెప్పారు, మీ సోషల్ మీడియా ముందు కూడా అదే చెప్పండి" అని న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం హాస్యనటులను ఆదేశించింది. జరిమానా లేదా ఖర్చుల ప్రశ్నను తరువాత నిర్ణయిస్తామని ధర్మాసనం తెలిపింది. జీవితంలో హాస్యం ఒక ముఖ్యమైన భాగమే అయినప్పటికీ, ఇతరులతో నవ్వడానికి, వారిని చూసి నవ్వడానికి మధ్య స్పష్టమైన రేఖ ఉందని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి నొక్కి చెప్పారు, అది అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు సహించలేమంటూ మండిపడ్డారు. నేడు చాలా మంది ప్రభావశీలులు ప్రసంగాన్ని "వాణిజ్యీకరించడం" చేస్తున్నారని, దానిని వినోదం కోసం మాత్రమే కాకుండా లాభం కోసం కూడా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

## 3,4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు

**న్యూఢిల్లీ :** జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం సెప్టెంబర్ 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరగనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న జీఎస్టీ సంస్కరణలపై చర్చించనున్నారు. జీఎస్టీ 2.0 పన్ను రేట్లలో పెద్ద మార్పులను కలిగి ఉంది. జీఎస్టీ నిర్మాణంలో చేసిన మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ జీఎస్టీ నిర్మాణంపై కూడా ఆలోచిస్తుంది.జీఎస్టీ సంస్కరణల కింద 12 శాతం, 28 శాతం స్లాబ్‌లను 5 శాతం, 18 శాతం స్లాబ్‌లలో చేర్చాలనే ప్రతిపాదనను ఉనీఓ గురువారం ఆమోదించింది. ఇప్పుడు దీనిపై కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. మద్యం, జూదం, పొగాకు వంటి వస్తువులపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది.ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జీఎస్టీ రేట్లను తగ్గించే హామీ ఇచ్చారు. ఈ దీపావళి నాటికి దేశంలోని సామాన్య పౌరులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వస్తువులు, సేవల పన్ను సవరించిన వ్యవస్థలో కేవలం రెండు పన్ను రేట్లను ప్రతిపాదించింది – 5 శాతం, 18 శాతం. దీనితో పాటు, 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్ రద్దు చేస్తారుప్రస్తుతం 0 శాతం, 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం కలిగిన నాలుగు స్లాబ్‌లు ఉన్నాయి, వీటిని తగ్గించి కేవలం స్టాండర్డ్, మెరిట్ అనే రెండు స్లాబ్‌లు మాత్రమే ఉంచుతారు. దేశంలో ఉపాధి కల్పన రంగాన్ని ప్రోత్సహించడానికి, జీఎస్టీ పన్ను నిర్మాణంలో 5 శాతం కంటే తక్కువ ప్రత్యేక స్లాబ్ ఉంచుతారు. దీనితోపాటు, 40 శాతం స్లాబ్ కూడా ప్రతిపాదనలో ఉంది. ఇందులో ఐదు నుంచి ఏడు హానికరమైన వస్తువులు ఉంటాయి.ప్రతిపాదన ప్రకారం, 12 శాతం స్లాబ్‌లో చేర్చిన 99 శాతం వస్తువులు 5 శాతం స్లాబ్‌లోకి వస్తాయి. అదేవిధంగా, 28 శాతం స్లాబ్‌లో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబ్‌లోకి మారుస్తారు. చిన్న కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తారని భావిస్తున్నారు, దీనివల్ల వాటి ధరలు తగ్గుతాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ రెండు-రేట్ల జీఎస్టీ నిర్మాణ ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్

# దేశానికి అతిపెద్ద సంపద యువతే.



-మొదటిపేజీ తరువాయి

అంచనాలు తీసుకురమ్మని ఆదేశించాను. మీ అవసరాలు ఏవైనా ఉంటే చెప్పండి, మేము నిధులు మంజూరు చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేను మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి వస్తాను. ఆర్ట్స్ కాలేజీ వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నేరుగా నిధులు కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. ఆరోజు నిరసనలు తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కూడా కనిపించకూడదని డీజీపీని ఆదేశిస్తున్నాను. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే ధైర్యం నాకుంది. కొంతమంది రాజకీయ నాయకులు పదవులు పోయాయని బాధపడుతున్నారు. తమ కొడుకులను ప్రోత్సహించలేకపోయారని ఆవేదన చెందుతున్నారు. కానీ వారి ఉచ్చులో మీరు పడొద్దు. సమస్య ఉంటే మాకు చెప్పండి, మా మంత్రులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ గ్రూప్ 1, 2 లాంటి ఉద్యోగాలు తెచ్చుకోవడానికి కాదు తెలంగాణ సమాజాన్ని పునర్ నిర్మించడానికి అవసరమైన మేథా సంపత్తిని ఆశిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అయి జిల్లా ఉన్నతాధికారులుగా పరిపాలన సాగిస్తున్నాం. 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు ఓటు హక్కు వయసును తగ్గించుకున్నాం. 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అవుతుంటే అదే వయసులో ఎమ్మెల్యేగా పోటీ చట్టసభల్లోకి ప్రవేశించి ప్రజా సేవ ఎందుకు చేయకూడదని ప్రశ్నించారు. కోదండరాం పై గతంలో జరిగిన కుట్రలను ప్రస్తావిస్తూ, "కోదండరాం సార్‌ను సుప్రీం కోర్టు వరకు లాగి పదవి నుంచి తొలగించారు. ఇదేంటీ పైశాచిక ఆనందం? మేము మళ్లీ ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తాం" అని ప్రకటించారు. ప్రభుత్వంపై సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా తప్పుడు ప్రచారం జరుగుతోందని సీఎం ఆరోపించారు. "ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో సింహాలు, ఏనుగులు ఉన్నాయని సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర అడ్డుకున్నారు. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేవు. కానీ మానవ రూపంలో ఉన్న మృగాలు మాత్రం ఉన్నాయి. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు. వాళ్లు తిరిగి వస్తే ఉస్మానియా యూనివర్సిటీని కూడా ఉండనివ్వరు," అని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. "మీ చదువుకు ఏం కావాలో అడగండి. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి చేయడం నా బాధ్యత. తెలంగాణ సమాజం బాగు కోరని అబద్ధాల సంఘం మాటలను నమ్మొద్దు," అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రెండో సీఎంగా బాధ్యతలు చేపట్టిన నేను పొట్టి శ్రీరాములు పేరును మార్చి రజాకర్లపై పోరాడిన, పాత్రికేయుడిగా రాణించిన సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నాం. వాళ్లు మన స్ఫూర్తి ప్రధాతలు. ఐఐఎఫ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాం. కోటి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి వారి పోరాటాన్ని గుర్తించుకున్నాం. కానీ సిద్ధాంతాలు నచ్చక కొందరు మనల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న కాలేజీలు, డిగ్రీ కాలేజీల విద్యార్థులను గంజాయికి అలవాటు చేసి ప్రశ్నించాల్సిన యువతను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరిగింది. ఒకనాడు దేశంలో, తెలంగాణ సమాజంలో ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ల్యాండ్ చట్టాలతో దళితులు, గిరిజనులు, పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారు. ఆనాడు భూమి ఉంటే గౌరవం అని ఇందిరమ్మ పోరుతో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పట్టాలిచ్చాయి. పోడు భూముల పట్టాలు, 25 లక్షల భూములు దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు పట్టాలుగా అందాయి. చదువు, చైతన్యం ఉంటేనే రాణిస్తారు. నా వద్ద పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు. నేను ఇవ్వగలిగింది నాణ్యమైన విద్య ఒక్కటే. రాష్ట్రంలో భూములు లేవు. పంపకాలు జరిగాయి. 1.50 కోట్ల ఎకరాలు సాగవుతుంటే 96 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. ఒకట్రెండు ఎకరాలు ఉన్నవారే. అందుకే మీరు ధనవంతులు కావాలంటే మేం నాణ్యమైన విద్యను అందిస్తాం. విద్యా ప్రమాణాలు పెంచాలంటే ఏం చేయాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ విలువైన సలహాలు, సూచనలు యూనివర్సిటీ ద్వారా ఇవ్వాలని' సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

### ఉద్యమాన్ని నిలబెట్టింది మీరే

ఉస్మానియా యూనివర్సిటీ అంటే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ పదం. ఓయూ, తెలంగాణ పదాలు అవిభక్త కవలలు లాంటివని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 1917లో నిజాం పాలనలో ప్రారంభమైన ఉస్మానియా యూనివర్సిటీ.. 1935 సమయానికి నిజాం నవాబును పొగుడుతూ పాడటం కాదు. వందే మాతరం పాడి వినిపించిన పీవీ నరసింహారావు ఈ గడ్డమీద నుంచి ధిక్కార స్వరం వినిపించారు. తండాలు, గూడెలు, గ్రామాల్లోని ఎర్రజెండా మోసి ఉద్యమబాట పట్టిన వారికి ఉస్మానియా యూనివర్సిటీ అండగా నిలిచింది. జాతీయ స్థాయిలో హోం మంత్రిగా చేసిన శివరాజ్ పాటిల్ నుంచి మొదలుకుని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా దేశ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసిన పీవీ ఓయూ పూర్వ విద్యార్థులే. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్న జైపాల్ రెడ్డి సైతం ఇక్కడ చదువుకున్న వారే. జార్జి రెడ్డి, గద్దర్ అన్నలను అందించిన విద్యాలయం ఉస్మానియా వర్సిటీ. తెలంగాణలో క్రియాశీలక భాగస్వామ్యం తీసుకుని ఎంతో మంది విద్యార్థులు, రాజకీయ నాయకులు, ప్రొఫెసర్లు, లాయర్లు, ఇతర రంగాల్లో ఉన్నవారు రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఉస్మానియాలో చదువుకునేది గవర్నమెంట్ జాబ్ కోసం కాదు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిబింబించే అడ్డా ఓయూ. ఇక మావల్ల కాదని కాడి కింద పడేస్తే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమ జెండా ఎత్తుకున్నాక పరిస్థితి మారిపోయింది. ఓయూ జేఏసీ కన్వీనర్ గా ప్రొఫెసర్ కోదండరాం అనాడు వ్యవహరించారు. రాజకీయ నాయకులు రాష్ట్రం కోసం ఉద్యమం చేస్తుంటే ప్రజలు వారిని అంతగా విశ్వసించలేదు.

మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి అమరుడై మనకందరికి మార్గం చూపించాడు. శ్రీకాంతాచారి ప్రాణార్పణతో ఆ కుటుంబానికి ఒరిగిందేమీ లేదు. కానీ మనలో చలనం తీసుకొచ్చాడు. అతడు బతికుంటే గొప్ప స్థాయిలో ఉండి తన కుటుంబానికి ఎంతో చేసేవాడు. కానీ తన ప్రాణాలు అర్పించి రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పాడు. యాదయ్య ఉస్మానియా వర్సిటీ గేటు వద్ద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని జై తెలంగాణ అని నినదించాడు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు, లాయర్లు, ఇంజినీర్లను అందించించి ఉస్మానియా యూనివర్సిటీ. 1989-91 ఓయూ విద్యార్థి అయిన సీవీ ఆనంద్ ఐపీఎస్ సాధించిన యంగెస్ట్ పర్సన్. నేడు ఆయన డీజీపీ క్యాడర్‌లో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచే ఓయూ కళావిహీనంగా తయారైంది. గత పాలనలో ఓయూలో వీసీలు, ప్రొఫెసర్ల నియామకం జరగక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఓయూను నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది. మళ్లీ ఓయూకు పూర్వ వైభవం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, కార్పొరేషన్ చైర్మన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు. అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముధోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బొజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముధోళ్ళు లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి. నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకు నేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది. హైకోర్టు సెప్టెంబర్ 30 లోపల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు మూడు పార్టీలకు రెఫరెండగా కావడంతో తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు పార్టీ ముఖ్య నేతలందరూ కూడా శమటోడ్చి కష్టపడి పని చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారుఅయితే గత ఎన్నికల్లో గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు తిరిగి మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహాన్ని సూపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ అవకాశాన్ని సద్విని చేసుకుని తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ఎన్నికల దోహదపడతాయని భావిస్తూ పల్లె ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంత ఓటర్లు మాత్రం ఏ పార్టీ ముగ్గు ఊపుతారోనని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

## మరి మీ ఎంపీలు కూడా ఓట్ చోరీతోనే గెలిచారా?

-మొదటిపేజీ తరువాయి

అంశాన్ని ఇక్కడ రామ్ చందర్‌రావు ప్రస్తావించారు. మరి కాంగ్రెస్ ఎంపీలు సైతం దొంగ ఓట్లతో గెలిచారా? అంటూ ప్రశ్నించారు. ' ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది. రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరతకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది. దీనిపై మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సృష్టిస్తున్న కృత్తిమ కొరత. రాష్ట్రం లో కాంగ్రెస్ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. యూరియా సమస్య పై కాంగ్రెస్ పార్టీ రైతులను రెచ్చ కొడుతుంది. ఓటమి భయం తో.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం భయ పడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలు..ఈ రెండు పార్టీలకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేయటం మామూలు విషయం కాదు' అని రామ్ చందర్ రావు స్పష్టం చేశారు. కాగా, నిన్న(ఆదివారం, ఆగస్టు 24) టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలోనూ దొంగ ఓట్లున్నాయి. దొంగ ఓట్లతోనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ గెలిచేవారు కాదు. బండిసంజయ్ బీసీ కాదు.. దేశ్‌ముఖ్. కులం మతం లేకపోతే బీజేపీ గెలవదు. దేవుడి పేరుతో మేం ఎన్నడూ ఎన్నికలప్పుడే దేవుడే గుర్తుకొస్తాడు. బీఆర్ఎస్ మూడు ముక్కలైంది. నాల్గవ ముక్క కోసం ఇంకొకరు ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు తప్ప.. వేరే పార్టీకి అవకాశం లేదు'అని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి జేబులో
## కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు.. కేటీఆర్ సెటైర్లు



రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల తెలంగాణ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్మూరు బీజేపీ నాయకురాలు ఆలూరు విజయభారతి, పలువురు బీజేపీ నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. గతంలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడానికి తాపత్రయ పడుతున్నారు. ఆ కత్తెర పట్టుకుని జాగ్రత్తగా తిరగండి," అంటూ కేటీఆర్ సెటైర్ వేశారు. ఈ రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. గతంలో కేసీఆర్ పునాది వేసిన భవనాలను ప్రారంభించి వచ్చారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న 'వికృతమైన' మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూసి రేవంత్‌ను బండ బూతులు తిడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేయకపోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. "గోదావరి నీళ్లను దిగువకు పంపి చంద్రబాబు కడుతున్న కనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నాడు. ఇది మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే జరుగుతోంది" అని అన్నారు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను కిందికి పంపించేందుకు కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "కాళేశ్వరం నీళ్లు ఆగకుండా, గోదావరి నీళ్లు కిందికి వెళ్లి చంద్రబాబు కడుతున్న బనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలనేది కేంద్రంలోని బీజేపీ, రేవంత్‌కు ఇచ్చిన ఆదేశం. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు," అని కేటీఆర్ తెలిపారు

## జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికులు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అంటున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఉన్నాయంటున్నారు. అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

## ఎట్టకేలకు మూసి ప్రక్షాళన నిధులు

**హైదరాబాద్ :** ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా మూసీ నది ప్రక్షాళణకు తెలంగాణ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుగాను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1500 కోట్లలో ప్రస్తుతానికి రూ.375 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళనను ప్రతష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగ వరకు తొలగించింది. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. మూసీ ప్రక్షాళన కోసం రాష్ట్ర మంత్రులు, అధికారుల బృందం విదేశాలలో పర్యటించి అక్కడ నది మధ్య ఉన్న నగరాలను పరిశీలించడం తెలిసిందే. తాజాగా నిధుల విడుదలకు పరిపాలనా పరమైన నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడంతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది. మూసీ నది సుందరీకరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఆమోదం తెలపడం తెలిసిందే. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్

# ఈ వయస్సులోను నాగార్జున ఇంత బిజీనా.. ఒకవైపు షోస్, మరోవైపు సినిమాలు



కెరీర్‌ని ఎప్పుడు ఎలా మలచుకోవాలో నాగార్జునకి తెలిసినంతగా ఎవరికి తెలియకపోవచ్చు. ఆయన ఫ్లాపులు వచ్చిన అధైర్యపడరు. ఈ వయస్సులోను కూడా ఉత్సాహంగా సినిమాలు, టీవీ షోస్, యాడ్స్‌తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ ఏడాది మల్టీ-స్టారర్ ప్రాజెక్టులు, పవర్‌ఫుల్ పాత్రలతో తెరపై ఆకట్టుకుంటూ, వెర్సటైల్ యాక్టింగ్‌తో సత్తా చాటుతున్నారు నాగ్. హీరోగా కాకుండా సపోర్టింగ్ పాత్రలు చేసిన కూడా అవి ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది నాగార్జున కుబేర, కూలీ చిత్రాలతో ప్రేక్షకులని పలకరించగా, కుబేరలో పాజిటివ్ షేడ్స్ ఉన్న దీపక్ పాత్రలో నటించారు. కూలీ లో మాత్రం పవర్ ఫుల్ నెగటివ్ రోల్ సైమన్ గా కనిపించారు. స్టార్డమ్‌ను పక్కన పెట్టి, ఇతర హీరోల సినిమాల్లో ముఖ్యమైన పాత్రలు చేయడమంటే చిన్న విషయం కాదు. కానీ నాగార్జున ఆ ఛాలెంజ్ స్వీకరించి సత్తా చాటుతున్నారు. ఈ రెండు పాత్రల ద్వారా ఆయనకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల్లోనూ మార్కెట్ పెరిగింది. ఇప్పుడు నాగార్జున తన కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోయే 100వ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఓ టాక్ షోలో మాట్లాడిన నాగార్జున, తన 100వ సినిమాకు తమిళ డైరెక్టర్ కార్తీక్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సినిమా త్వరలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఇది యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోతోంది. "కింగ్ 100" అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు నాగార్జున బిజీ షెడ్యూల్ ఇక్కడితోనే ఆగలేదు. బిగ్ బాస్ సీజన్ 9 కు కూడా హోస్ట్‌గా కూడా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్‌లో ఇది మొదలు కానుంది. ఒకవైపు రియాలిటీ షో షెడ్యూల్, మరోవైపు సినిమా షూటింగ్.. రెండింటినీ సమాంతరంగా నిర్వహించేందుకు నాగార్జున ప్లాన్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మొత్తానికి 2025లో నాగ్ బిజీయెస్ట్ స్టార్‌గా మారారు. నాగార్జున తన 100వ సినిమాలో చాలా డైనమిక్ పాత్రలో కనిపించనున్నారట. ఎమోషన్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్నీ కలగలిసిన ఈ చిత్రం ఆయన కెరీర్‌కు మైల్ స్టోన్‌గా మారాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# బాలీవుడ్‌లో చాలా తక్కువ పారితోషికం.. పెద్ద సినిమాల్లో ఛాన్సుల్లేవ్!



హీరోయిన్ సిమ్రాన్ ఇండస్ట్రీకి వచ్చి నేటి(ఆగస్టు 25)కి 30 ఏళ్లు పూర్తవుతుంది. హర్‌జై అనే హిందీ చిత్రంతో 1995లో కెరీర్ ప్రారంభించింది సిమ్రాన్. బాలీవుడ్‌లో కన్నా సౌత్‌లోనే ఎక్కువ స్టార్‌డమ్ తెచ్చుకుంది. తెలుగు, తమిళ భాషల్లో అనేక సినిమాలు చేసింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీలో నేను గుల్మోహర్ అనే సినిమా చేశాను. ఆ మూవీ టీమ్ అంతా కూడా చాలామంచివారు. అదే సమయంలో మరో ప్రాజెక్ట్ కూడా చేశాను. కానీ, అక్కడ ఎవరితోనూ కనెక్ట్ కాలేకపోయాను. పైగా ఇక్కడ పాత్రకు నేను సూట్ అవుతానా? లేదా? అని లుక్ టెస్ట్ చేస్తుంటారు. అందుకు నేను అభ్యంతరమేమీ చెప్పను. ఓకే కానీ, కొందరు నాగురించి తెలియక.. పాత్రకు సరిపోతానో? లేదోనని వీడియో చేసి పంపించమంటారు. అంతేకాకుండా.. సౌత్ ఇండస్ట్రీలో ఇచ్చే రెమ్యునరేషన్‌లో పదో వంతు మాత్రమే చెల్లిస్తారు. అందుకే నా గురించి పూర్తిగా తెలుసుకున్నవారి దగ్గరే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. టూరిస్ట్ ఫ్యామిలీ తర్వాత చిన్న, మధ్య తరహా సినిమా అవకాశాలు చాలానే వచ్చాయి. అందులోనూ మహిళా ప్రాధాన్యత ఉన్న స్క్రిప్టులే ఎక్కువ! కానీ, పెద్ద ప్రొడక్షన్ హౌస్ నుంచి, బడా దర్శకనిర్మాతల నుంచి మాత్రం ఒక్క ఆఫర్ కూడా రాలేదు. నా కెరీర్‌లో చాలా హిట్లు ఉన్నాయి. ఎంతోమంది యంగ్ టాలెంట్ నన్ను ఆదర్శంగా తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది అని చెప్పుకొచ్చింది. ఈ ఏడాది సిమ్రాన్ ఫుల్ బిజీ. శబ్దంతో అలరించిన ఆమె గుడ్ బ్యాడ్ అగ్లీలో అతిథి పాత్రలో మెరిసింది. టూరిస్ట్ ఫ్యామిలీతో సూపర్ హిట్టు అందుకుంది. ప్రస్తుతం ద లాస్ట్ వన్ అనే మూవీలో యాక్ట్ చేస్తోంది. విక్రమ్ సరసన నటించిన ధ్రువ నక్షత్రం ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు.



# పెద్ది సినిమాను తిరస్కరించిన నటి

ప్రస్తుతం ఇండియాలోనే టాప్ స్టార్లలో ఒకడు రామ్ చరణ్. ఆర్ఆర్ఆర్ సినిమాతో అతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. అలాంటి హీరో సినిమాలో కీలక పాత్ర చేయమంటే ఏ నటి అయినా సంతోషంగా ఒప్పుకుంటుంది. కానీ మలయాళ నటి స్వశిక మాత్రం చరణ్ కొత్త చిత్రం పెద్ది కోసం అడిగితే నో చెప్పేసిందట. ఆ చిత్ర బృందం నుంచి తనను మళ్లీ మళ్లీ అడిగినా ఆ సినిమా చేయను అనేసిందట. ఇంత క్రేజీ ప్రాజెక్టులో నటించడానికి ఆమెకు వచ్చిన అభ్యంతరం ఏంటి అనిపించడం సహజం. ఐతే ఇందులో ఆమెకు ఆఫర్ చేసింది చరణ్ తల్లి పాత్ర అట.స్వశిక వయసు ప్రస్తుతం 33 ఏళ్లే. రామ్ చరణ్‌కేమో 40 ఏళ్లు వచ్చేశాయి. స్వశిక తమిళ, మలయాళ భాషల్లో కొన్ని మిడిలేజ్డ్ పాత్రలు చేసిన మాట వాస్తవం. ఆమె ఎక్కువగా క్యారెక్టర్ రోల్సే చేస్తోంది. అంత మాత్రాన చరణ్ కంటే ఏడేళ్లు తక్కువ వయసున్న అమ్మాయిని తనకు తల్లిగా నటించమని అంటే ఫీలవ్వకుండా ఉంటుందా? తాను ఇప్పుడే ఆ తరహా పాత్రలు చేయాలనుకోవడం లేదని.. అందుకే ఆ సినిమాకు ఎన్నిసార్లు అడిగినా ఓకే చెప్పలేదని స్వశిక వెల్లడించింది. స్వశిక 2009 నుంచి సినిమాల్లో నటిస్తోంది. తమిళంలో వాగై అనే చిత్రంతో ఆమె కథానాయికగా పరిచయం అయింది. తర్వాత తమిళం, మలయాళంలో పలు చిత్రాల్లో నటించింది. తెలుగులోనూ ఎటు చూసినా నువ్వే అనే చిన్న సినిమాలో నటించింది స్వశిక. ఐతే ఈ మధ్య తమిళం, మలయాళంలో ఆమె చేసిన కొన్ని క్యారెక్టర్ రోల్స్ బాగా క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా సూరి హీరోగా చేసిన మామన్ చిత్రంలో ఆమె చేసిన అక్క పాత్రకు చాలా పేరొచ్చింది. అదే సమయంలో ఆమె తెలుగులోకి తమ్ముడు చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అడవిలో ట్రక్కు నడిపే వెరైటీ పాత్రలో నటించింది స్వశిక. కానీ ఆ చిత్రం డిజాస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో బ్రేక్ రాలేదు. చరణ్ సినిమాలో తల్లి పాత్ర చేస్తే మంచి పేరే వచ్చేదేమో కానీ.. అది తన వయసుకు తగ్గ పాత్ర కాకపోవడంతో నో చెప్పింది. ప్రస్తుతం తమిళంలో ఆమె సూర్య హీరోగా నటిస్తున్న కరుప్పు చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. తమిళం, మలయాళంలో ఆమె చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి.

# కూలీ, వార్ 2 చిత్రాలు ఆ చిన్న సినిమా ముందు తేలిపోయాయా.. ఇది కదా సక్సెస్ అంటే..




ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఒక కొత్త ట్రెండ్ నెలకొంది . పెద్ద హీరోలు, భారీ బడ్జెట్, గ్రాండియర్ సెట్‌లు, హైఎండ్ గ్రాఫిక్స్, పాన్ ఇండియా రిలీజ్‌లతో తెగ హంగామా చేస్తున్నారు. కానీ ఈ డిజైన్‌లో ఒక పెద్ద లోపం కనిపిస్తోంది, అదే "కథ". సినిమాకు ప్రాణం కథే అయినా, ఈ మధ్యకాలంలో దాన్ని పక్కనబెట్టి మార్కెటింగ్ అండ్ మ్యాగ్నిట్యూడ్ మీదే ఫోకస్ పెరిగిపోతోంది. ఫలితంగా, వందల కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు కథ లేకపోవడంతో డిజాస్టర్‌గా మిగులుతున్నాయి. అదే సమయంలో మంచి కథతో రూపొందిన చిన్న సినిమాలు మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ కోవలోకే వస్తుంది సు ఫ్రమ్ సో. సు ఫ్రమ్ సో , ఓ కన్నడ హారర్ కామెడీ చిత్రం కాగా, ఆగస్టు 8న విడుదలైన ఈ సినిమా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెద్ద హైప్ లేకుండా రిలీజైనప్పటికీ, సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే బలమైన మౌత్ టాక్‌ను సంపాదించింది. కేవలం రూ.6 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.35 కోట్లు వసూలు చేయడం గమనార్హం. అది కూడా ఎక్కువగా కన్నడ వెర్షన్ నుంచే. తెలుగులోనూ ఈ సినిమాకు భారీ స్పందన లభిస్తోంది. మూడు వారాలు దాటినా ఇంకా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. వార్ 2 (ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ కాంబో) ,కూలీ (రజినీకాంత్ %-% నాగార్జున కాంబో) వంటి పాన్ ఇండియా బిగ్గీలను కూడా బాక్సాఫీస్ పరంగా పక్కకు నెట్టి సు ఫ్రమ్ సో చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేస్తుంది. రెండు భారీ పాన్ ఇండియా చిత్రాల నడుమ విడుదలైన ఈ చిత్రం లాభాల బాట పట్టడం నిజంగా గొప్ప విషయం. సు ఫ్రమ్ సో సినిమా విషయానికి వస్తే.. జెపి తుమినాడ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో జెపి తుమినాడ్, షనీల్ గౌతమ్, రాజ్ బి శెట్టి, ప్రకాష్ తుమినాడ్, సంధ్య అరకెరె లు కీలక పాత్రలు పోషించారు.అలాగే ఈ సినిమాని కన్నడలో శశిధర్ శెట్టి బరోడా, రవి రాయ్ కైలాస, రాజ్.బి. శెట్టి లు నిర్మించగా తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ విడుదల చేసారు.. చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించడంతో ఇది కదా అసలైన సక్సెస్ అంటే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.